ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 17.06.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రంగారెడ్డి జిల్లా ఆ రుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రారంభించారు . ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇలాంటి విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోందని అన్నారు.

2. ప్రధానమంత్రి కుసుమ్ పథకం కింద సహకార సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు.

3. 'రైతు భరోసా ' నిధులను జూన్ 26 నుం చి ప్రభుత్వం విడుదల చేస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

4. గిరిజన ప్రాంతమైన ములుగు జిల్లాలో మొట్టమొదటి ప్రైవేట్ ఐటీ సంస్థను మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఈరోజు ప్రారంభించారు.

**CM - SCHOOL**

రంగారెడ్డి జిల్లా ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రారంభించారు. నాణ్యమైన విద్య , క్రీడా శిక్షణ అందించేందుకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇలాంటి విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు . రాష్ట్ర భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందన్న సీఎం, ఇప్పటికే 1,814 మంది విద్యార్థులు ఆ రుట్ల పాఠశాలలో చేరారరని అన్నారు. 'యంగ్ ఇండియా' కార్యక్రమాలతో సహా ప్రభుత్వం చేపట్టిన విద్యా సంస్కరణలను స్వయంగా చూడాలంటూ రేవంత్ రెడ్డి రాజకీయ ప్రత్యర్థులకు సవాల్ విసిరారు . భవిష్యత్తులో ఒలింపిక్ పతకాల కోసం విద్యార్థులను సిద్ధం చేయడమే లక్ష్యంగా , ప్రముఖ ఆటగాడు మెస్సీతో జరిగిన విజయవంతమైన ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను గుర్తుచేస్తూ క్రీడల ప్రాధాన్యతను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా తెలియజేశారు.

**బైట్: సీఎం రేవంత్**

పీటీసీ హైదరాబాద్

**బండి సంజయ్**

సహకార సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుంటే పెద్ద ఎత్తున లాభాలు ఆర్జించే అవకాశం ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మొదట జన ఔషధి కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం చొప్పదండి శివారులో ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్ ను సందర్శించారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అయిన ఖర్చు , రుణం వివరాలను అధికారులను అడిగి

తెలుసుకున్నారు.  పీఎం కుసుం పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం సహకార సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటును ప్రోత్సహిస్తోంద          ని, ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన వ్యయంలో 80 శాతానికిపైగా నాబార్డు రుణ సౌకర్యం కల్పిస్తోందని బండి సంజయ్ అన్నారు.

పీటీసీ, కరీంనగర్

**రైతు భరోసా**

ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన 'రైతు భరోసా' నిధులను జూన్ 26 నుంచి ప్రభుత్వం విడుదల చేయడం ప్రారంభిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.   ఈ సందర్భంగా  సచివాలయంలో మాట్లాడిన ఆయన  ,  రాబోయే సీజన్‌లో పంటల ఎంపికపై రైతులకు మార్గదర్శకత్వం చేయడానికి ఒక సమగ్ర ప్రణాళికను ఖరారు చేస్తున్నట్లు తెలిపారు. ఏడు నిర్దిష్ట విత్తన రకాలకు విపరీతమైన డిమాండ్ ఉందని పేర్కొన్నారు. ఈ       విత్తనాలను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయాలని భావిస్తోందని,  ఆ ఏడు పంటలకు అదనపు బోనస్‌లను అందించే విషయాన్ని కూడా పరిశీలిస్తోందని చెప్పారు.

పీటీసీ హైదరాబాద్

**కడియం శ్రీహరి**

జనగామ జిల్లా నర్సింగరావుపల్లి గ్రామంలో కొత్తగా పునరుద్ధరించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను , పూర్వ ప్రాథమిక పాఠశాలను స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే

కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ ప్రాథమిక పాఠశాల గత 14 ఏళ్లుగా మూతపడి ఉంది. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసిన శ్రీహరి , తన నియోజకవర్గంలో ఉపాధ్యాయులు , మౌలిక సదుపాయాల కొరత కారణంగా ఏ ప్రభుత్వ పాఠశాల మూతపడకుండా చూస్తానని హామీ ఇచ్చారు. దీనికంటే ముందుగా, స్థానిక లబ్ధిదారులు , అధికారులతో కలిసి శ్రీహరి కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను కూడా ప్రారంభించారు.

పీటీసీ జనగామ

**అజహరుద్దీన్**

గాంధీ భవన్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం అనంతరం , తెలంగాణ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్ ఈరోజు ఇందిరా భవన్‌లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసమే పని చేస్తుందని స్పష్టం చేసిన మంత్రి, 200కు పైగా వినతులను పరిశీలించానని , జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుని 50 సమస్యలను తక్షణమే పరిష్కరించానని తెలిపారు.

పీటీసీ హైదరాబాద్

**రామచందర్ రావు**

అధికారిక నియామకాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం , కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నార న్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ రాష్ట్ర

అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మండిపడ్డారు. రైల్వే మంత్రితో సమావేశం కోరుతూ కిషన్ రెడ్డికి ముఖ్యమంత్రి ఇటీవల రాసిన లేఖను పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి ఆడుతున్న రాజకీయ నాటకంగా ఆయన అభివర్ణించారు. గతంలో రేవంత్ రెడ్డి స్వతంత్రంగా అనేకసార్లు కేంద్ర మంత్రులను కలిశారని గుర్తుచేశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 ప్రాజెక్ట్ ఆలస్యం కావడానికి కేంద్రం తిరస్కరించడం కారణం కాదని , అవసరమైన సాంకేతిక, ఆర్థిక నివేదికలను సమర్పించడంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే దీనికి కారణమని పేర్కొన్నారు.

పీటీసీ హైదరాబాద్

**సీతక్క**

గిరిజన ప్రాంతమైన ములుగు జిల్లాలో మొట్టమొదటి ప్రైవేట్ ఐటీ సంస్థ శ్రియా ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌ను మంత్రి ధనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ టోర్కడే హేమంత్ సహదేవరావుతో కలిసి ప్రారంభించారు. గ్రామీణ యువతకు సమాన అవకాశాలు కల్పించేందుకు సాంకేతిక రంగాన్ని వికేంద్రీకరించడం ఎంతో ముఖ్యమని సీతక్క అన్నారు. యాప్ డెవలప్‌మెంట్ వంటి ఆధునిక నైపుణ్యాలలో స్థానిక యువతకు శిక్షణ ఇస్తున్నందుకు , గత సంవత్సర కాలంగా ఈ ఏజెన్సీ గిరిజన యువతకు నిరంతర ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నందుకు సీతక్క సంస్థను అభినందించారు.

పీటీసీ ములుగు

**కేటీఆర్**

ఖమ్మం జిల్లా పాలేరులో జరిగిన పార్టీ సమావేశంలో బీఆర్ఎస్ కార్యనిర్వహణ అధ్యక్షుడు కే తారక రామారావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అక్రమ మైనింగ్ , భూ సెటిల్మెంట్లు , ఇసుక మాఫియాల ద్వారా శ్రీనివాస రెడ్డి ఎంతో సంపదను ఆర్జించారని, రెవెన్యూ శాఖలను ఉద్దేశపూర్వకంగానే పరిమితం చేశారని అన్నారు.

పీటీసీ ఖమ్మం

**హరీష్ రావు**

హుస్నాబాద్‌లో జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు , ఓటర్ల సర్వే అవగాహన సదస్సుకు మాజీ మంత్రి , బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి. హరీష్ రావు హాజరయ్యారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఇంటింటి వెరిఫికేషన్ ప్రక్రియలో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. సవరించిన ఓటర్ల జాబితా నుండి అర్హులైన బీఆర్ఎస్ ఓటర్ల పేర్లు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా తొలగించబడకుండా చూసుకోవాలని అని హరీష్ రావు అన్నారు.

పీటీసీ సిద్ధిపేట

**GHMC ప్రధాన కార్యాలయం**

హైదరాబాద్ GHMC ప్రధాన కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ 'పై కీలక సమావేశం జరిగింది. GHMC కమిషనర్ ఆర్.వి. కర్ణన్ , జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా , అదనపు కమిషనర్

కె.చంద్రకళ ఈ సమీక్ష నిర్వహించారు. లోపాలు లేని ఓటర్ల జాబితా కోసం అర్హులందరికీ ఆంగ్లంలో ఎన్యుమరేషన్ ఫారమ్‌లు పంపిణీ చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు.

పీటీసీ హైదరాబాద్

**వార్షిక రుణ ప్రణాళిక**

హైదరాబాద్ జిల్లా వార్షిక రుణ ప్రణాళిక ఖరారైంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను మొత్తం 4 లక్షల 81 వేల 936 కోట్ల రూపాయలతో రూపొందించిన ఈ ప్రణాళికను జిల్లా అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డి విడుదల చేశారు. ఇందులో ప్రాధాన్యత రంగానికి 1 లక్షా 41 వేల 208 కోట్ల రూపాయలను కేటాయించారు.

పీటీసీ హైదరాబాద్

**వాటర్ ప్లాంట్**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని నివాసితులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ప్రభుత్వ విప్ , డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ కొత్త వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యానికి సురక్షితమైన తాగునీరు

ఎంతో అవసరమని పేర్కొంటూ, నాణ్యమైన నీటిని  అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.

స్ట్రింగర్ మహబూ బాబాద్

**మల్లురవి**

న్యూఢిల్లీలో ఈరోజు పరిశ్రమలపై జరిగిన  పార్లమెంటరీ స్థాయి సంఘ సమావేశానికి డా.  ఎంపీ డాక్టర్ మల్లు రవి    హాజరయ్యారు. ఎంఎస్ఎమ్ఈ రంగాలకు మద్దతు ఇచ్చే విధానాలపై ఈ కమిటీ చర్చించింది.        పరిశ్రమలను మరింత బలోపేతం చేయడం కోసం అవలంభించాల్సిన చర్యల గురించి ఈ సమావేశంలో చర్చించారు.

డెస్క్

**ఫెర్టిలైజర్ యాప్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం బేతంపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఫెర్టిలైజర్ యాప్ ను జిల్లా కలెక్టర్ అంకిత్ ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ యాప్ ను ఉపయోగించి రైతులు ఇంటి వద్ద నుంచే యూరియాను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. జిల్లాలో వ్యవసాయ అవసరాలకు సుమారు 40 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతుందని, ప్రస్తుతం 15 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

పీటీసీ- భద్రాద్రి కొత్తగూడెం

**ఆసిఫాబాద్**

ఆసిఫాబాద్ జిల్లాలో ఈనెల 25వ తేదీ నుం        చి నిర్వహించే ఓటరు జాబితా సమగ్రంగా తయారు చేసే ప్రక్రియ స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ కు జిల్లాలో ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత కోరారు. కలెక్టరేట్ లో డి పి ఆర్ ఓ సంపత్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ .. ఈనెల 25వ తేదీ నుంచి జిల్లాలో ఈ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు.

పీటీసీ ఆసిఫాబాద్

**పవన్ కళ్యాణ్ పర్యటన**

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి , జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వరంగల్ పర్యటనలో భాగంగా ఈరోజు భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి సన్నిధిలో పవన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వరంగల్ జిల్లా పీటీసీ